# దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

- పథకం అమలుకు జాప్యం ఎందుకు
- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్
- డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్లకు వినతి



5

keratam.in

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

మంగళవారం, 04 జూలై 2023 

## ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- రైస్ మిల్లుల లక్ష్యం మేర సిఎంఆర్ సాధించాలి
- బీసి కులవృత్తులకు ఆర్థిక సహాయపు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి
- రెండవ విడత గొర్రెల పంపిణీకి ఎంపిక చేసిన లబ్ధిదారులకు యూనిట్లు అందించాలి
- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరిత హారం, సిఎంఆర్ రైస్, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, 2వ విడత గొర్రెల పంపిణీ , గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్. డా శాంతి కుమారి మాట్లాడుతూ పోడు భూముల పట్టా పంపిణి కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ధరణిలో నూతన పట్టాదారుల బ్యాంకు వివరాలు సేకరించి అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు.







ఆయిల్ పామ్ సాగుకు ప్రతి నెల లక్ష్యాలను నిర్ధేశించుకొని సాధించాలని అన్నారు. ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, ప్రతి రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం, పూర్తి సామర్థ్యంతో రైస్ మిల్లు నడుస్తుందా తదితర అంశాలను పరిశీలించాలని సీఎస్ ఆదేశించారు. తెలంగాణకు హరితహారంలో బాగంగా గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేర ఉపాధి హామీ పథకం క్రింద గుంతలు తీయు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. బీసి కులవృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం క్రింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని చెప్పారు. రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకు జిల్లా వారిగా ప్రతి నెలా గ్రౌండ్ చేయాల్సిన యూనిట్లపై లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన గ్రౌండింగ్ పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన స్మశానవాటికలో త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌక ర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు చెప్పా రు. రైతుల నుంచి డ్రిప్, మొక్కలకు డీడీలు తీసు కుంటూ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో క్లస్ట ర్ల వారిగా లక్ష్యాలు నిర్దేశించుకొని ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ప్రతి రోజూ స్టాక్ వివరాల సమాచారం అందించాలని, కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రణాళిక ప్రకారం అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత అంశంలో కఠినంగా వ్యవహరించాలని, నకిలీ విత్తనాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణిలో నూతన పట్టాదారులు వివరాలు అప్ డేట్ చేయాలని సూచించారు. రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో తహసిల్దార్ లతో బృందాలు ఏర్పాటు చేసి రైస్ మిల్లుల తనిఖీ చేసి త్వరితగతిన మిల్లింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మిల్లింగ్ చేసిన వెంటనే రైస్ మిల్లుల నుంచి ఎఫ్.సి.ఐ గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. లక్ష్యం. మేర సి. ఎం.ఆర్ మిల్లింహ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. హరితహారం గురించి మాట్లాడుతూ

గ్రామాల వారీగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేర ఉపాధి హామీ పథకం కింద పిట్టింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మొక్కల సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అవెన్యూ ప్లాంటేషన్ మొక్కకు ట్రి గార్డ్ ఏర్పాటు చేయాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క లెక్క పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలన్నారు.

బీసి కులవృత్తుల వారికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష ఆర్థిక సహాయం కింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా ను ఆన్లైన్ చేయాలని చెప్పారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా జరగాలని తెలిపారు. బీసి కులవృత్తులు దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలన్నారు.

రెండవ విడత పంపిణీ చేసే గొర్రెల యూనిట్లు తప్పని సరిగా జియో ట్యాగింగ్ చేయాలని చెప్పారు. పంపిణి చేసిన గొర్రెల యూనిట్ లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫెరెన్సులో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, పశు సంవర్ధక శాఖ డిడి డా పురందర్, పీఆర్ ఈ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



## జిఎంను సన్మానించిన

# చైర్‌పర్సన్ దంపతులు

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇల్లందు నుండి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన జిఎం షాలంరాజుకి జిఎం ఆఫీసులో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ బొకే అందజేసి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ గతంలో జీకే ఓసీలో పిఓగా వివిధ హెూదాలలో పనిచేసి ప్రమోషన్‌పై ఇల్లందు జిఎంగా వెళ్లి తిరిగి కొత్తగూడెం ఏరియా జీఎంగా రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మునుమందు ఇంకా ఉన్నతమైన హోదాలను అలంకరించాలని, సింగరేణి కార్మికులు అధికారుల మన్ననాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, జిఎం స్ట్రక్చర్ నెంబర్‌లు రాజేశ్వరరావు, జోసఫ్, సెంట్రల్ కమిటీ నెంబర్ మురాద్, బ్రాంచ్ సెక్రటరీ భీముడు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు రవి కుమార్, బూర్గుల రాంసింగ్, మైన్స్ కమిటీ నెంబర్ ప్రకాష్ రావు, టిబిజికేస్ నాయకులు, యూనియన్ సభ్యులు గురు స్వామి, అక్బర్ పాషా, కె.వి.రమణ, లక్ష్మణరావు, రాజీర్, ఈశ్వర్, బిఆర్ఎస్ నాయకులు దొమ్మేటి నాగేశ్వరరావు, సూరిబాబు, షరీఫ్, సూరజ్, శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# 2009 విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్
- ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడి పై కలెక్టర్‌కి ఫిర్యాదు

2

## గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్లకు కనీస వేతనం

# రూ.26వేలు ఇవ్వాలి



**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఒకటే హెూదాను అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ధర్నా సభలో బి.మధు మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా డైలీ వేజ్ వర్కర్లుగా పిలవబడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 3070 మంది కార్మికులను ఆర్థిక శాఖ డైలీ వేస్ అనే పదాన్ని ఆమోదించటం లేదు అనే పేరుతో వారిని ఔట్ సోర్సింగ్ కార్మికులుగా మార్చి వేతనాలు తగ్గించాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందని ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న వేతనాన్ని ఏమాత్రం తగ్గించకుండా కనీస వేతనం రూ.26000గా నిర్ణయించి రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరికీ ఒకే హోదాను(పేరును) నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేసింది. 35 సంవత్సరాల సర్వీస్‌ని గుర్తించకుండా ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనాలోచితంగా అడ్డగోలు నిర్ణయాలు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. సహజ న్యాయ సూత్రానికి విరుద్ధంగా ఉన్న వేతనాన్ని తగ్గించడం చట్ట వ్యతిరేకమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ విద్యారంగానికి తమ శ్రమను ధారపోస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పేర్కొన్నారు. 1998- 2000 సంవత్సరం మధ్యకాలంలో రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం నూతనంగా 50కి పైగా ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పిందని ఆ సందర్భంగా ఇచ్చిన జీవో నెంబర్ 70లో ప్రభుత్వమే డైలీ వేజ్ ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని, కాంట్రాక్టు ప్రాతిపదికన టీచర్లను నియమించాలని జీవో ఇచ్చిందని సిఐటియు గుర్తుచేసింది. కానీ ప్రస్తుత ఆర్థిక శాఖ అధికారులు 1994 కు ముందే ఉన్న వర్కర్లను మాత్రమే డైలీ వేజ్ వర్కర్లుగా గుర్తిస్తామని మిగిలిన వారిని గుర్తించమని పేర్కొనడం సరైనది కాదని సిఐటియు పేర్కొన్నది. 94 తర్వాత 1998- 2000 సంవత్సరం మధ్యలో ఆర్థిక శాఖ డైలీ వేజ్ వర్కర్ల నియామకాన్ని ఎలా అంగీకరించిందని సిఐటియు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ అధికారులు తలా తోక లేని నిర్ణయాలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిఐటియు విమర్శించింది. 94కి ముందు నుండే 400 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని వారిలో ఇప్పుడు 150 మంది పేర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు చెప్పటం వారి యొక్క బాధ్యత రాహిత్యానికి, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవటానికి నిదర్శనంగా పేర్కొన్నారు. మొత్తం కార్మికుల యొక్క సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ,రెండు నుంచి పది నెలల వరకు వివిధ జిల్లాల్లో వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. కరోనా లాక్ డౌన్ కాలానికి పూర్తి వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ప్రతి వర్కర్ కి రెండు జతల యూనిఫాం బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోస్ట్ మె ట్రిక్ వర్కర్ల నుండి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కట్ చేసిన పీఎఫ్ డబ్బులు మొత్తం కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా ఏజన్సీ నిర్వాహకులను ఆదేశించాలని, పీఎఫ్ డబ్బులు కార్మికుల ఎకౌంట్లో డబ్బులుజమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. అనంతరం సమస్యలతో కూడిన వింత పత్రాన్ని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డైలీ వేజ్ వర్కర్లందరినీ ఒకే హెూదా కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని దీనివల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వర్కర్లకు వేతనాలు తగ్గుతాయని అయితే సిఐటియు యూనియన్ కోరిన విధంగా వారి వేతనాలు తగ్గించకుండా వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి, ఆర్థిక శాఖకు లేక పెడతామని పేర్కొన్నారు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు వారి వేతనాలు పెంచే విధంగా త్వరలోనే ఆదేశాలు వస్తాయని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి రెండు జతల యూనిఫాం బట్టలు ఇచ్చే విధంగా కమిషనర్ గారి ముందు, గౌరవ మంత్రి గారి ముందు ప్రతిపాదనలు పెడతామని వారి




ఆమోదంతో యూనిఫామ్ బట్టలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిఎఫ్ డబ్బులు వర్కర్ల ఎకౌంట్లో పూర్తిస్థాయిలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు .1994కి ముందు నుండి పనిచేస్తున్న వారి వివరాలను అన్ని ఐటీడీఏల నుండి మరొకసారి సమగ్రంగా తెప్పించి వారి పేర్లను పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల వారీగా బకాయి వేతనాలు చెల్లించేందుకు అవసరమైన బడ్జెట్ విడుదల చేశామని జిల్లా అధికారులు ఎందుకు చెల్లించలేదు సమీక్షించేందుకు జూన్ 4వ తేదీన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని అనంతరం బకాయి వేతనాలు మొత్తం చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని సర్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు రత్నం, రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, నాయకులు హీరాలాల్, శ్రీను, అనంతరాములు, పద్మ, రాములు, జయ, లక్ష్మణ్ నాయక్, రామ, డి.శ్రీనివాస్, పున్నమ్మ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# 2009 విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్**
- **ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడి పై కలెక్టర్‌కి ఫిర్యాదు**

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా





కామేష్ గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ కు సోమవారం లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధికఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు.ప్రైవేటు విద్యా సంస్థల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల విషయమై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.2009 విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచిత విద్య అందించాలనే నిబంధనలను ప్రైవేట్ విద్యా సంస్థలు ఏవి పాటించడం లేదని అన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు అడ్మిషన్ నెంబర్ తో కూడిన నోటీస్ బోర్డ్ లో పెట్టాల్సి ఉందని గుర్తు చేశారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ బాధ్యతలు తీసుకొని ప్రతి ప్రైవేట్ విద్యా సంస్థలకు నోటీసులు అందించి,నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటే తప్ప ఈ విద్య దోపిడీని అరికట్టలేమని అన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెట్టి ఆనందరావు, జర్పుల కళ్యాణ్, గూగులోత్ రాహుల్, తుమ్మ వంశీ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన సభ విజయవంతం

- ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

జన గర్జన సభను విజయవంతం చేసిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, ఐఎన్‌టియూసీ నాయకులకు సభకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన జన గర్జన సభకు దేశ చరిత్రలో కని విని ఎరుగని విధంగా ప్రజలు అభిమానంతో వెళుతుండగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార మదంతో పోలీసులను అడుగు అడుగున పెట్టి వాహనాలను ఆపి సభకు వెళ్లకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు సామ వేదదండోపాయాలుగా ప్రయత్నాలు చేసిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానాన్ని, ఆప్యాయతను కేసీఆర్ ఎత్తు గడలను తిప్పి కొట్టారని తెలిపారు. అఖండ జన సందోహంతో జనగర్జన సభను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వితంతువులకు, ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ పథకం అమలు చేస్తామని, మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి ఒక్క కుటుంబం తోడు ఉందని, అదే విధంగా తెలంగాణలో కూడా ప్రతి ఒక్క కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి మాయమాటల కేసీఆర్‌నీ గద్దె దించాలని, కేసీఆర్ చేసే అరాచకాలను ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీతో పేదలకు నాయ్యం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు శ్రమిస్తానని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.






## రైతు సమన్వయ కమిటీ లక్ష్మీదేవిపల్లి
# మండల కన్వీనర్‌గా నిమ్మకాయల

### ఏకీగ్రీవంగా ఎన్నిక చేసిన ఎమ్మెల్యే వనమా

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో లక్ష్మీదేవిపల్లి మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో రైతు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా నిమ్మకాయల సాంబశివరావుని కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘువేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ భూక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాష, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.ఏ రజాక్, కాసుల వెంకట్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబు రావు, మూర్తి, సర్పంచులు తాటి పద్మ, బలరాం, కోరం చంద్రశేఖర్, ప్రశాంత్, మంగ, లలిత, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, మాచర్ల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు పూర్ణ, ఎగ్ బాల్, ఐకే సత్యనారాయణ, కొంపెల్లి వెంకన్న, డైరెక్టర్ బోడారాములు, తాటి తిరుమలేష్, చిన్న మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఏరియా సివిల్ డిపార్ట్మెంట్
# ఏజీఎంగా సిహెచ్ రామకృష్ణ

### అభినందనలు తెలిపిన టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎండి.రజాక్

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఏజీఎంగా సిహెచ్ రామకృష్ణ బదిలీపై వచ్చి చార్జి తీసుకున్నందున ఆయనకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రెటరీ శనిగరపు కుమారస్వామి ఆధ్వర్యంలో స్వాగతం పలకడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, కాలనీలో ఉన్నటువంటి పారిశుద్ధ్య, నీటి సమస్యలు త్వరగా పరిష్కరించాలని తెలపడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ అన్ని పనులు త్వరగా అయ్యేటట్టు చూస్తామని తెలపడం జరిగింది. ఇందులో ఈఈ సివిల్ రాజారావు, పిఏ సత్యనారాయణ, సూపర్వైజర్లు మాటేటి శ్రీనివాస్ మరియు నవీన్, టీబీజీకేఎస్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ గుబ్బల భాస్కర్, చిట్టిబాబు, మల్లారపు కొమురయ్య, ప్రదీపు, ఏడుకొండలు, నాగేశ్వరరావు, రమేష్, లెనిన్ బాబు, వెంకటేశ్వర్లు, కరుణాకర్ రావు, వేజ్జాల శ్రీనివాస్, కట్ల శ్రీనివాసు, విజయకుమార్, నాగేందర్, నాగేశ్వరరావు, మల్లికార్జున్, శివ, రాము, శ్రీపాల్ రెడ్డి, భాను కమల్, వర ప్రకాష్, రామ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా జనగర్జన సభ

## ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ జనగర్జన సభకు జిల్లా నలుమూలాల నుండి, కొత్తగూడెం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ధన్యవాదాలు తెలిపారు.సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా ఖమ్మంలో ఎస్ఆర్ గార్డెన్ వెనుక వంద ఎకరాల స్థలంలో తెలంగాణ జనగర్జన పేరిట ఏర్పాటు చేసిన బహిరంగ సభ విజయవంతం అవడంతో సక్సెస్ మీట్ పేరిట కొత్తగూడెం విద్యానగర్ కాలనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాగా సీతారాములు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జనగర్జన సభకు జిల్లా నలుమూలాల నుండి, కొత్తగూడెం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పోలీసులను అడ్డం పెట్టుకుని అధికార పార్టీ ఎన్నో అడ్డంకులు సృష్టించిన ఇంత పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభను దిగ్విజయం చేసినందుకు నాయకులలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జనగర్జన సభ దిగ్విజయం మాకు మనోధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వెయ్యేనుగుల బలాన్ని చేకూర్చినట్లుందన్నారు. ఈ సమావేశంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీంపాషా, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లోశెట్టి నాగార్జున, ఓబీసీ కొత్తగూడెం మండల అధ్యక్షుడు అమడగాని జయప్రకాష్, ఓబీసీ సుజాత నగర్ మండల అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, సీనియర్ నాయకులు చిమట నాగేశ్వరరావు, మురిపిడి మాధవరావు, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు మరణించిన ప్రజల గుండెల్లో జీవించే ఉంటారు

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండల పరిధిలో గల త్రీ ఇంక్లైన్ ప్రాంతం నివాసి కామ్రేడ్ బరిగల సాయిలుతన 70వ జయంతి ఉత్సవాలు తన నివాసంలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా. మాట్లాడుతూ బరిగెల సాయిలు 1953, జూలై 03న, పోరాటాల గడ్డ పంజాబ్ గడ్డలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ 1970 సంవత్సరం నుండి విద్యార్థి దశ నుండే విప్లవ భావాలతో అనేక పోరాటాలు చేస్తూ, 1972 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌లో విధుల్లో చేరి (ఎఐటియూసి) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్లో పనిచేస్తూ, భారత కమ్యూనిస్టు పార్టీకి ఏనలేని సేవలు అందిస్తూ అటు కార్మికులకు ఇటు పార్టీ సభ్యులకు అన్యాయం వచ్చిందన్న అంటే నేనున్నానంటూ అనేక పోరాటాలు చేసి, 1980 సంవత్సరం నుంచి 1990 సంవత్సరం వరకు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శిగా పనిచేస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలు పాలయ్యారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూనంనేని సాంబశివరావు తలపెట్టిన మణుగూరు నుండి ఖమ్మం వరకు 400 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసి, కూనంనేంతో 2014లో అమర నిరాహార దీక్షలో పాల్గొని జైలు కు వెళ్లారు ,రాజకీయ నాయకుడిగా ఆయన సింగరేణిలో సొసైటీ నాయకుడి నుండి మొదలుకొని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కి జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ 2000 సంవత్సరంలో కొత్తగూడెంలో జరిగిన మొట్టమొదటి మున్సిపల్ ఎన్నికలలో రామవరం పట్టణంలోని పంజాబ్ గడ్డలో సిపిఐ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిచి కొత్తగూడెం పట్టణానికి మొట్టమొదటి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికై కొత్తగూడెం పట్టణ అభివృద్ధితో పాటు రామవరం పట్టణ అభివృద్ధికి అనేక పోరాటాలు చేసి ,నిధులు సాధించి అభివృద్ధి చేసి పార్టీలకతీతంగా అందరి మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి బరిగెల సాయిలు అని ఈ సందర్భంగా పాషా అన్నారు.

ఈ కార్యక్రమంలో బరిగెల కుటుంబ సభ్యులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ, కుమారులు బరిగెల ప్రవీణ్ కుమార్, బరిగెల భూపేష్ కుమార్, కుమార్తె పద్మలత, శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్ సాయి వర్ధిని సిపిఐ జిల్లా నాయకులు గుత్తుల సత్యనారాయణ, సలిగంటి శ్రీనివాస్, రామవరం బ్రాంచ్ కార్యదర్శి పేయ్యాల రంగారావు, టోపీ సత్యనారాయణ, మాటేటి గోపాల్, ఫాయూం, తూముల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాటి మోహన్, తాడి వెంకటరావు, మర్రి గోపి, 2 ఇంక్లైన్ సర్పంచ్ గూగులోత్ నగేష్ ,ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, గోగ్గెల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు కర్షి రత్నకుమారి, షాహిన్, మామిడాల ధనలక్ష్మి, మంద నిర్మల,మద్దెల విజయలక్ష్మి, పొలమూరి విజయలక్ష్మి, భాగ్య, భోగి వెంకటరమణ, రమాదేవి, దాసరి సరోజ, యువజన సమైక్య జిల్లా నాయకులు ఖాయుం, దాట్ల శ్రావణ్, కొచ్చర్ల జోసఫ్, జలీల్, బట్టు నరేష్, కుమ్మరి మధు, అంజి, మారపాక నరేష్, మాదిగ సంక్షేమ సంఘం నాయకులు బొంకురి పోశం, సామర్ల సమ్మయ్య, కాంపెల్లి దుర్గయ్య, ఇండిగ పల్లి శంకర్, కొత్తూరి రవి, ఇల్లందుల పోచయ్య, బీసీ సంఘం నాయకులు కె .శివప్రసాద్ (బచ్చు), ఇమాంది ప్రసాద్, నాగేశ్వర రావు, ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా నాయకులు ముత్యాల కార్తీక్ నాయుడు, పి. ధర్మారావు, రాజు తదితరులు పాల్గొన్నారు






# నూతన జీఎం సెక్యూరిటీగా దీక్షితులు

## స్వాగతం పలికిన యస్.యస్.ఓ రమణారెడ్డి, రజాక్

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**




సింగరేణి జనరల్ మేనేజర్ సెక్యూరిటీగా బాధ్యతలు స్వీకరించిన దీక్షితులు సోమవారం సోమవారం కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ సందర్శించిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ నూతన జిఎం సెక్యూరిటీ దీక్షితులని మర్యాద పూర్వకంగా కలిసినారు. రజాక్ ఆధ్వర్యంలో యస్.యస్.ఓ. రమణారెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది సిబ్బంది పుష్పగుచ్చంతో స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా జియం సెక్యూరిటీ కొత్తగూడెం ఏరియా సెక్యూ రిటీకి సంబం ధించిన వివరాలు అడిగి తెలుసుకుని, పలు చెక్ పోస్ట్‌లను సంద ర్శించినారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టు జియం సెక్యూరిటి వేణుమాధవ్, ఫిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు రామసుబ్బారావు, రాజయ్య, త్రిపాటి, హనోక్ రాజు, చంద్రమోహన్, సుబ్బారావు, సురేష్, రెహమాన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 10 నుంచి మిడ్డే మిల్ బంద్ -సమ్మె సైరన్

## జిల్లా కార్యదర్శి సత్తన్నపల్లి విజయ లక్ష్మి

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ మొత్తం అన్ని ప్రభుత్వ పాఠశాల లో మిడ్డే మిల్ బంద్ నేపథ్యం లో బడి పిల్లలకు మధ్యాహనం భోజనం బంద్ కానున్నది. తెలంగాణ ప్రభుత్వం గత విద్యా సంత్సరంలో 8 నెలల నుండి వంట ఏజెన్సీలకు బిల్స్ - జీతాలు ఇవ్వకుండా పెండింగ్ పెట్టిన నేపథ్యంలో అనేక మార్లు మంత్రికి, అధికారులకు మొర పెట్టుకున్న ఫలితం లేకపోవటంతో పేట్టుబడులు పెట్టి వంట ఉండి పెట్టిన బిల్స్ రకాపోవటంతో అప్పులు ఎక్కవ అయి ఇబ్బందులు పడుతున్న వర్కర్స్ జులై 10 నుంచి సమ్మెకి దిగుతున్నట్లు మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి తెలియచేసారు. సోమవారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభావతి, మంగ, శంకరమ్మ, కళావతి, బాలమ్మ, విజయ, సుభద్ర, సుజాత, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.



# దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి

- పథకం అమలుకు జాప్యం ఎందుకు
- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్
- డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్లకు వినతి



**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, అరకొరగా కొద్ది మంది దళితులకు దళితబందు మంజూరు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని సిపిఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. డిహెచ్ఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మి దేవిపల్లి మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని, పథకం కోసం లక్షలాది నిరుపేద దళిత కుటుంబాలు ఎదురుచూస్తున్నారన్నారు. తొలిదఫా, రెండో దఫా పథకం మంజూరు చేసి చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ పథకాన్ని రద్దు చేస్తూ దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. పథకం మంజూరుకోసం డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు సేకరించి వారిని కఠిణంగా శిక్షించాలని, ఈ పథకం అమలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరారు. జీవో నెం.25ను సవరించి గృహలక్ష్మి పథకంలో ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ, ప్రైవేటు భూమీ సేకరించి పేదల స్వంతిటి కల నెరవేర్చాలని కోరారు. భూ పంపిణీకి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, పోలమూరి శ్రీనివాస్, కొచ్చెర్ల జోసఫ్, పోలమూరి ధనలక్ష్మి, మందా నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించి

# సమ్మెను నివారించాలి

- జిల్లా సిపిఐ నేత పంచాయతీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి మురళి డిమాండ్
- మండల అధికారికి సమ్మెనోటీ అందించిన నాయకులు

**శామ్, జూలై03(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు ఈనెల ఆరవ తారీకు నుండి గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టే సమ్మె నోటీసులు ఈరోజు చుంచుపల్లి మండల అధికారి శనివారం అందించారు. ఈ సందర్బంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గ్రామాల అభివృధికి, పారిశుద్ధ్య నిర్వహణకు అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతి కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయటం దురదృష్ట కరం అని అన్నారు. సమస్యల పరిస్కారం కోసం పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం వల్లే రాష్ట్ర వ్యాపితంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దుంపల అమరనాథ్ జిల్లా గౌరవ సలహాదారు రామచంద్రుని కిషోర్, వంశీ, షరీఫ్, శ్రీకాంత్, సంపత్, ప్రవీణ్, దుర్గ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రనాట్యం ఆరంగేట్రం సోలో నృత్య ప్రదర్శన

**ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసిన పదహారేళ్ల కుమారి సాయి నిఖిత కాటూరి**

**హైదరాబాద్,జూలై03(కెరటం ప్రతినిధి)**

అభినవ సత్యభామగా ప్రసిద్ది చెందిన ఆంధ్రనాట్యంకు చెందిన ప్రసిద్ద నాట్యాచారులు ఆచార్య శ్రీ కళా కృష్ణ శిష్యురాలు, ప్రఖ్యాత ఆంధ్ర నాట్యం కళాకారిణి, జె పి మోర్గాన్ చేజ్, ఎగ్జిక్యూటివ్ డ్కెరెక్టర్, సునీల గొల్లపూడికి కుమార్తె, శిష్యురాల్కెన అయిన కుమారి సాయి నిఖిత కాటూరి తన పదహారేళ్ల చిరుప్రాయంలోనే అత్యంత క్లిష్టమైనదిగా భావించే అతి పురాతన నృత్య సాంప్రదాయం ఆంధ్రనాట్యాన్ని గచ్చిబౌలిలోని బ్రహ్మ కుమారి శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో జరిగిన ఆంధ్రనాట్యం ఆలయస్థానం నృత్య రూపకం ప్రదర్శనతో ప్రేక్షకులతో పాటు ప్రసిద్ధ నృత్యకారులు మరియు గురువులను కూడా అబ్బుర పరిచింది. ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమానికి గౌరవ అతిథులుగా బ్రహ్మ కుమారీస్ రీజనల్ సెంటర్స్, ఇన్‌ఛార్జ్, రాజయోగి బీకే కులదీప్ గారి తో పాటు కెమెరామెన్, ఎడిటర్, దర్శకుడు, నటుడు అయిన మీర్ ఎస్ మరియు ఆయన సతీమణి భువనేశ్వరి మరియు దక్షిణ భారత చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖ నటీనటుల జంట అయిన మధు శాలిని మరియు గోకుల్ ఆనంద్‌లు హాజరైనారు.

రెండు గంటలకు పైగా సాగిన ఈ నృత్య ప్రదర్శనలో అలయ సంప్రదాయ పుష్పాంజలి నట రాగం - ఆది తాళం శబ్ద పల్లవి, ఆరభి రాగం - ఆది తాళం శ్రీ మహా గణపతే నట రాగం - ఆది తాళం - మయూరం విశ్వనాథ శాస్త్రి కృష్ణ కైవరం, మోహన రాగం - ఆది తాళం - మజ్జి వెంకు నాయుడు బీ రంగనాథ స్వామిపై రామాయణ కీర్తన బీ భైరవి రాగం - ఆది తాళం - కోట సుబ్రమణ్య శాస్త్రి బీ దేవి స్తోత్రం, రాగ మాలిక - రూపక



తాళం- పొన్నయ్య పిళ్ళై బీ తరంగం, మోహన రాగం - ఆది తాళం - యతి నారాయణ తీర్థులు మరియు థిల్లాన కుంతీ మాధవ స్వామికి అంకితం, కపి రాగం - ఆది తాళం ప్రదర్శితం కాగా, ప్రదర్శనలోని ఆమె ప్రతి నృత్య భంగిమ ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ప్రశంసలను అందుకుంది.

కుమారి సాయి నిఖిత కాటూరి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్‌లో లిటరేచర్, సైకాలజీ మరియు బయాలజీలను అభ్యసిస్తున్నారు. తల్లి వైపు నుండి ప్రాచీన నాట్య కళా ప్రదర్శనలను మరియు తండ్రి వైపు నుండి తెలుగు కవిత్వంకు చెందిన ఘనమైన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న నిఖిత చాలా చిన్న వయస్సు నుండి సహజంగానే సంగీతం, నృత్యం మరియు సాహిత్యం వైపు మొగ్గు చూపడం జరిగింది. ఇటీవల మార్చి 2023లో బుక్‌లీఫ్ పబ్లిషర్స్ ఆమె కవితల సంపుటి "అన్‌సెడ్ థాట్స్" పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆమె తన తొలి ప్రదర్శన పట్ల ఎంతో ఉత్సాహవంతమైన మరియు ఉద్వేగభరితమైన క్షణంగా పేర్కొన్నది మరియు ఈ సందర్బంగా తన గురువులు, తల్లిదండ్రులు మరియు మార్గదర్శకులకు కృతజ్ఞతలు తెలిపింది.

ఆంధ్రనాట్యం నృత్య కళ విద్యార్థినిగా నిఖిత ప్రయాణం ఐదేళ్ల క్రితం తన తల్లి మరియు గురువు అయిన శ్రీమతి సునీల గొల్లపూడితో ప్రారంభమైంది. ఈ నృత్యంలో ఉన్న సూక్ష్మమైన, లావణ్యమైన మరియు క్లిష్టమైన పద భంగిమల పట్ల ఆమె ఆకర్షితురాల్కెంది. ప్రముఖ ఆంధ్ర నాట్యాచార్యులు, గురువు, అభినవ సత్యభామగా ప్రసిద్ధి చెందిన, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, శ్రీ కళా కృష్ణ గారి శిష్యరికంలో ఆమె తన టెక్నిక్ మరియు న్కెపుణ్యం మెరుగుపరుచుకుని మరింత రాటుదేలింది.

ఆమె ప్రస్తుతం తన తల్లి గారి నుండి, చెన్నైకి చెందిన ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ ఎ శ్యామ్ ప్రకాష్ గురువు నుండి కర్ణాటక గాత్రంలో శిక్షణ పొందుతున్నది మరియు భారతీయ రాగంలో లెవెల్ 3ను క్లియర్ చేసింది. సంగీతం పట్ల అమితమైన ఆసక్తి కలిగిన నిఖిత పియానో వాయించడాన్ని కూడా ఆస్వాదిస్తున్నది మరియు ట్రినిటీ లెవల్ 2ని డిస్టింక్షన్‌తో దానిని పూర్తి చేసింది.




## శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవం 49వ సంవత్సరం - గంగపుత్ర సంఘం సబ్జి మండి

**హైదరాబాద్, జూలై03(కెరటం ప్రతినిధి)**

శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవం 49వ సంవత్సరం - గంగపుత్ర సంఘం సబ్జి మండి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. న్యూగంగానగర్ లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం నుండి భారీ తొట్టెలను సబ్జి మండి మహంకాళి దేవాలయంకు చేరుకుని అక్కడ నుండి పోతరాజుల విన్యాసాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుతో గోల్కొండ శ్రీశ్రీశ్రీ జగదాంబిక ఎల్లమ్మ దేవాలయంకు చేరుకుని అమ్మవారి తొట్టెలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అనందేశి విజయ్ కిశోర్ గారు, ప్రధాన కార్యదర్శి, అంబటి విజయ్ ఆనంద్ గారు, గోల్కొండ పూజా కమిటీ అధ్యక్షుడు అల్లె వినోద్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి గుడుమని చంద్ర కాంత్, ముషీరాబాద్ ఎమ్మెల్యే, శ్రీ ముఠా గోపాల్ గారు, చిలుకూరి బాలాజీ టెంపుల్ అర్చకులు, శ్రీ రంగరాజన్ గారు, సామాజిక కార్యకర్త చికోటీ ప్రవీణ్ గారు మరియు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయం కమిటీ సభ్యులు మరియు గంగపుత్ర సంఘం పదాదికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

